# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 181 | పేజీలు: 4 | వెల: రూ.3/- | బుధవారం 9 అక్టోబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్




## ఎల్బీ స్టేడియంలో మెగా డీఎస్సీ వేడుక

### సీఎం చేతుల మీదుగా నేడు పట్టాల పంపిణీ

**హైదరాబాద్, అక్టోబర్ 8 (ప్రభాత ఉదయం):** ఎల్బీ స్టేడియంలో బుధవారం డీఎస్సీ కొలువుల పండగ జరగనుంది. డిఎస్సీ అర్హ పొందిన వారికి సీఎం రేవంత్ రెడ్డి నియాక పత్రాలు అందచేయనున్నారు. ఎంపికైన అభ్యర్థులకి డీఎస్సీ ఉత్తర్వులు ఇవ్వనున్నారు. ఈ కారణంగా.. ఎల్బీ స్టేడియం వైపుగా వచ్చే వారికి ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు

..మిగతా 2లో

# ఇండియా కూటమికి జమ్ముకశ్మీర్ 'జై'

49 సీట్లతో అధికారం కైవసం చేసుకున్న నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ కూటమి

29 సీట్లకే పరిమితమైన భారతీయ జనతా పార్టీ..

బోణీ కొట్టిన ఆమ్ ఆద్మీ పార్టీ..

ఒమర్ అబ్దుల్లాకే సీఎం పదవి!





**శ్రీనగర్, అక్టోబర్ 8 (ప్రభాత ఉదయం):** పదేండ్ల తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జమ్ము కశ్మీర్ ప్రజలు ఇండియా కూటమికి జై కొట్టారు. 90 స్థానాలకు గానూ 49 స్థానాలను గెలిపించి అధికారాన్ని కట్టబెట్టారు. మొదటిసారి ఒంటరిగా అధికారంలోకి రావాలని భావించిన బీజేపీ 29 సీట్లకు పరిమితమైంది. ఈ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ సత్తా చాటింది. ఏకంగా 42 స్థానాలను ఆ పార్టీ కైవసం చేసుకుంది. కాంగ్రెస్‌కు మాత్రం చేదు ఫలితాలే వచ్చాయి. నేషనల్ కాన్ఫరెన్స్‌తో పొత్తు ఉన్నప్పటికీ కేవలం ఆరు స్థానాలను మాత్రమే ఆ పార్టీ గెలుచుకుంది. 2014లో బీజేపీతో కలిసి అధికారాన్ని చేపట్టిన పీడీపీ ఈసారి దారుణ పరాభవాన్ని ఎదుర్కొన్నది. అప్పుడు 28 సీట్లు గెలిచిన ఆ పార్టీకి ఇప్పుడు కేవలం మూడు స్థానాలే దక్కాయి. ఇండియా కూటమి భాగస్వామిగా సీపీఎం ఒక స్థానాన్ని దక్కించుకుంది. స్వతంత్రులు, వేర్పాటువాద అనుకూల నాయకులు కూడా పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఒక స్థానాన్ని గెలుచుకొని ఖాతా తెరిచింది.

### జమ్ము ప్రాంతానికే బీజేపీ పరిమితం

జమ్ము కశ్మీర్‌లో అధికారంపై కన్నేసిన బీజేపీ ప్రతిపక్షానికే పరిమితమైంది. ఆ పార్టీ 62 స్థానాల్లో పోటీ చేసి 29 స్థానాల్లో మాత్రమే గెలిచింది. 2014లో

..మిగతా 2లో

# హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్

ముచ్చటగా మూడోసారి హర్యానాలో ప్రభుత్వం

90 స్థానాల్లో 48 సీట్లు సాధించి సంపూర్ణ ఆధిక్యం

మరోమారు విపక్షపాత్రకు పరిమితమైన కాంగ్రెస్



**న్యూఢిల్లీ, అక్టోబర్ 8 (ప్రభాత ఉదయం):** హర్యానాలో ముచ్చటగా మూడోసారి బీజేపీ విజయం సాధించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ ఎవరు ఊహించని విధంగా కాషాయ పార్టీ హ్యాట్రిక్ కొట్టింది. హర్యానాలోని మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకుగానూ 48 సీట్ల విజయ ఢంకా మోగించి ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్ 46 సీట్ల మార్క్‌ను క్రాస్ చేసింది. తద్వారా మరోసారి హర్యానా గడ్డపై బీజేపీ జెండా రెపరెపలాడనుంది. కాగా, ఎన్నికల కౌంటింగ్ మొదట్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగా బీజేపీ వెనుకంజలో ఉండగా.. కాంగ్రెస్ భారీ అధిక్యం సాధించింది. దీంతో ఎగ్జిట్ పోల్స్ అంచనాల మేరకు కాంగ్రెస్ పార్టీ హర్యానాలో విజయం సాధించడం ఖాయమని అంతా ఫిక్స్ అయారు. ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం వద్ద హస్తం పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చుతూ, సీట్లు పంపుకుంటూ ఏకంగా సంబురాలు చేసుకున్నారు. కానీ ఆ ఆనందం కాంగ్రెస్ కార్యకర్తలకు ఎంతో సేపు నిలువలేదు. మూడు, నాలుగు రౌండ్ల కౌంటింగ్ నుండి బీజేపీ తన సత్తా చాటింది. వరుస రౌండ్లలో అధిక్యం సాధిస్తూ జెడ్ దూసుకొచ్చింది. అప్పటి వరకు మొదటి స్థానంలో కొనసాగిన కాంగ్రెస్ బీజేపీ దెబ్బకు రెండో స్థానానికి పరిమితం అయ్యింది. అక్కడ నుండి ఇక కాంగ్రెస్ పార్టీ బీజేపీని బీట్ చేయలేక సెకండ్ ప్లేస్?లోనే నిలిచిపోయింది. 37 స్థానాలకే పరిమితమై మరోసారి అధికారానికి కాంగ్రెస్ దూరమైంది. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్‌కు (46 స్థానాలు) 9 సీట్ల దూరంలో ఆగిపోయిన కాంగ్రెస్.. హర్యానాలో మరోసారి ప్రతిపక్షానికి పరిమితమైంది. ఇక, కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగా బరిలోకి దిగిన ఆప్ ఘోర పరాజయం పాల్కెంది. పోటీ చేసిన అన్ని స్థానాల్లో ఓటమి పాల్కె.. కనీసం ఖాతా కూడా తెరవలేదు. లోక్ సభ ఎన్నికల తర్వాత దేశంలో రెండు రాష్ట్రాల్లో జమ్మూ కాశ్మీర్, హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల్లో జరగగా.. హర్యానాలో అధికారం నిలబెట్టుకున్న బీజేపీ.. జమ్మూ కాశ్మీర్ లోనూ గతానికంటే మెరుగైన ఫలితాలు రాబట్టింది.

# 10న ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ

### భారీగా ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం

ఫైర్ వర్క్స్, లేజర్‌షోలతో ఆకట్టుకునేలా ఏర్పాట్లు

అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి



**హైదరాబాద్, అక్టోబర్ 8 (ప్రభాత ఉదయం):** హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై దాదాపు పదివేల మంది మహిళలతో ఈనెల 10 వతేదీన సద్దుల బతుకమ్మ ఉత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలియచేశారు. 10వ తేదీన నిర్వహించే సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్ల పై నేడు సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల కార్యదర్శులు, పోలీస్

..మిగతా 2లో



## తెలంగాణలో మోటార్ వెహికిల్ యాక్ట్ మరింత కఠినతరం

### ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, అక్టోబర్ 8 (ప్రభాత ఉదయం):** తెలంగాణ రవాణాశాఖలో పలు కీలక మార్పులు తీసుకొస్తున్నట్లు ప్రకటించారు ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్. ప్రధానంగా.. వెహికిల్ స్క్రాప్ పాలసీ, వాహనాల ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్లు, వాహన్ సారథి పోర్టల్ అమలు, ట్రాఫిక్ రూల్స్ కఠినతరం చేయడం, అవగాహన కల్పించడం లాంటి అంశాలపై ఫోకస్ పెట్టినట్లు తెలిపారు. దానిలో భాగంగా.. దేశంలోని 28 రాష్ట్రాలు ఇప్పటికే అమలు చేస్తున్న భారత మోటారు వాహన చట్టంలోని వాహన్ సారిథి తెలంగాణలోనూ అమలు చేయబోతున్నామన్నారు. దీని ద్వారా వాహనదారులకు సంబంధించిన అంతరాష్ట్ర ఇబ్బందులకు చెక్ పడుతుందని చెప్పారు. అలాగే.. వెహికల్ స్క్రాపింగ్ పాలసీ అమలుకు నిర్ణయించామన్నారు. ప్రైవేట్ వాహనాల వాలెంటరీ వెహికిల్ స్క్రాపింగ్ పాలసీ ద్వారా వాహనదారులకు సర్టిఫికెట్లు ఇచ్చి.. కొత్తగా వాహనాలు కొనుగోలు చేస్తే లైఫ్ టాక్స్‌లో రాయితీలు ఇస్తామన్నారు. బైక్స్ తుక్కుగా మారిస్తే.. లైఫ్ ట్యాక్స్‌లో కనీసం రూ.వెయ్యి నుంచి రూ.ఆరేడు వేల వరకు, ఫోర్ వీలర్ వాహనాలకు అయితే కనీసం రూ.15 వేలు, గరిష్ఠంగా రూ.50 వేల వరకు డిస్కౌంట్

..మిగతా 2లో



మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు ఆహ్వాన పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





తన కూతురు వివాహానికి తెలంగాణ రాష్ట్ర స్పీకర్ ప్రసాద్ కుమార్, ఐటీ మంత్రి శ్రీధర్ బాబులను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

# మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, తెలంగాణ స్పీకర్ ప్రసాద్ కుమార్, మంత్రి శ్రీధర్ బాబులను ఆహ్వానించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, అక్టోబర్ 8 (ప్రభాత ఉదయం): భారత దేశ మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడుని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర ఐటీ, శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుని కలిసి మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లా రెడ్డితో కలసి తన కూతురు వివాహానికి హాజరై ఆశీర్వదించాలని మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్

2011 జనాభా లెక్కల ప్రకారమే..



2

## మెషీన్ లెర్నింగ్ ఆవిష్కరణలకు నోబెల్

భౌతిక శాస్త్రంలో ఇద్దరికి పురస్కారం.. జాన్ హెూప్‌ఫీల్డ్, హింటన్‌కు అవార్డు



2

# ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్

## 2011 జనాభా లెక్కల ప్రకారమే..

**హైదరాబాద్, అక్టోబర్ 8 (ప్రభాత ఉదయం):** హైదరాబాద్, తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలుకు ఏక సభ్య కమిషన్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. మంగళవారం సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన నాలుగవ కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో మంత్రులు దామోదర రాజనరసింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీతక్క, పొన్నం ప్రభాకర్‌లు హాజరయ్యారు. అడ్వకేట్ జనరల్ న్యాయ సలహా మేరకు వీలున్నంత త్వరగా కమిషన్ ఏర్పాటు చేయాలని కేబినెట్ సబ్ కమిటీ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, రాష్ట్ర ప్రభుత్వ యస్.సి అభివృద్ధి శాఖా ప్రత్యేక కార్యదర్శి శ్రీధర్, ఐ.ఏ.యస్ అధికారులు బుర్రా వెంకటేశం,లోకేష్ కుమార్, దానకిశోర్, టి.కే.శ్రీదేవి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో ఇప్పటికే అధికారుల బృందం తమిళనాడు,పంజాబ్ రాష్ట్రాలలో పర్యటించి అధ్యయనం చేసిందని, 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన ఉపకులాల వర్గీకరణ ఉంటుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశం అనంతరం వెల్లడించారు. అందుకు సంబంధించి విద్య, ఉద్యోగాల గణాంకాల సమాచారాన్ని నివేదిక రూపంలో అందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఎస్సీ



వర్గీకరణపై ప్రజాభిప్రాయ సేకరణకు గాను మంత్రివర్గ ఉపసంఘం త్వరలోనే జిల్లాల వారీగా పర్యటించనున్నట్లు మంత్రి తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అధ్యయనాన్ని నిర్దిష్టమైన టైంబౌండ్ పెట్టుకుని పూర్తి చేయాలని ఆయన సూచించారు.

కమిషన్ నియామకంలో అడ్వకేట్ జనరల్ సూచనలను ముందుగానే పరిగణనలోకి తీసుకోవాలని కేబినెట్ సబ్ కమిటీ అధికారులకు సూచించింది. ఇద్దరు లేదా ముగ్గురు సభ్యుల కమిషన్ కంటే ఏకసభ్య కమిషన్ అయితేనే, నిర్ణయాలు తీసుకోవటం సులభంగా ఉంటుందని, చట్టపరంగా, న్యాయపరమైన సమస్యలు రాకుండా చూడటం సులభమని కేబినెట్ సబ్ కమిటీ అభిప్రాయపడింది.

### నేడు రాష్ట్రవ్యాప్త నిరసన

హైదరాబాద్, స్వేచ్ఛ: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేయకుండానే తెలంగాణ సర్కారు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేయటాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకత్వంలో నేడు (బుధవారం) రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు చేయాలని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వర్గీకరణ లేకుండానే నేడు 11 వేల ప్రభుత్వ టీచర్లకు నియామక పత్రాలు అందించటం దుర్మార్గమని మండిపడ్డారు. సీఎం తీరును నిరసిస్తూ నేడు హైదరాబాద్‌లో ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి బషీర్ బాగ్ వరకు ర్యాలీ నిర్వహిస్తామని, అన్ని జిల్లా కేంద్రాల్లో అంబేద్కర్ విగ్రహాల నుంచి కలెక్టర్ కార్యాలయాల వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేయాలని.. కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని నేతలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాలలకు కొమ్ము కాస్తూ మాదిగల గొంతు కోస్తోందని, తక్షణం ఎస్సీ వర్గీకరణ జరిపి, ఆ తర్వాతే ప్రభుత్వ ఉద్యోగాలు, ఎస్సీల సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఇండియా కూటమికి జమ్మూకశ్మీర్ 'జై'

మొదటి పేజీ తరువాయి...

25 సీట్లు గెలిచిన ఆ పార్టీ ఇప్పుడు నాలుగు స్థానాలను పెంచుకుంది. అయితే, బీజేపీ కేవలం జమ్ము ప్రాంతానికే పరిమితమైంది. గెలిచిన 29 స్థానాలూ ఇక్కడివే. కశ్మీర్ లోయలో ఆ పార్టీ ఒక్క స్థానాన్ని సైతం గెలుచుకోలేకపోయింది. కశ్మీర్ ప్రాంతంలో 20 మందికి పైగా బీజేపీ అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతయ్యాయి. బీజేపీ జమ్ము కశ్మీర్ అధ్యక్షుడు రవీందర్ రైనాతో పాటు బీజేపీకి చెందిన ఇద్దరు మాజీ మంత్రులు ఓటమి చవిచూశారు.

### కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ

నేషనల్ కాన్ఫరెన్స్‌తో పొత్తు ఉన్నప్పటికీ కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో ఎదురుదెబ్బ తగిలింది. పొత్తులో భాగంగా 32 స్థానాలకు పోటీ చేసిన కాంగ్రెస్ కేవలం ఆరు స్థానాలను మాత్రమే గెలుచుకుంది. గత ఎన్నికల్లో 12 స్థానాలు సాధించిన ఆ పార్టీ ఇప్పుడు ఆరు స్థానాలను కోల్పోయింది. జమ్ము ప్రాంతంలో అయితే కాంగ్రెస్‌కు చేదు ఫలితాలు వచ్చాయి. జమ్ములో 29 స్థానాలకు పోటీ చేసిన కాంగ్రెస్ కేవలం రాజౌరి స్థానాన్ని మాత్రమే 1,404 ఓట్ల మెజార్టీతో గెలవగలిగింది. కాంగ్రెస్ నుంచి మాజీ ఉప ముఖ్యమంత్రి తారాచంద్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ్ భల్లాతో పాటు పలువురు కీలక నేతలు ఓటమి చవిచూశారు.

### మరోసారి సీఎంగా ఒమర్ అబ్దుల్లా

ఇండియా కూటమికి మ్యాజిక్ ఫిగర్ రావడంతో ఒమర్ అబ్దుల్లా సీఎం కానున్నట్టు ఆయన తండ్రి, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా ప్రకటించారు. ప్రస్తుతం నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడిగా ఉన్న ఒమర్ అబ్దుల్లా 2009 నుంచి 2014 మధ్య జమ్ము కశ్మీర్ సీఎంగా పని చేశారు. 1999 నుంచి 2002 వరకు కేంద్రమంత్రిగానూ వ్యవహరించారు.

### వేర్పాటువాదుల తిరస్కరణ

వేర్పాటువాదిగా ముద్రపడి లోక్‌సభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన ఇంజినీర్ రషీద్ ప్రభావం ఈ ఎన్నికల్లో పెద్దగా కనిపించలేదు. ఆయన నేతృత్వంలోని అవామీ ఇత్తెహాద్ పార్టీతో పాటు వేర్పాటువాద అనుకూల జమాతే ఇస్లామీ ఈ ఎన్నికల్లో ఎదురుదెబ్బలు తిన్నాయి. అవామీ ఇత్తెహాద్ 44 స్థానాలకు పోటీ చేయగా, జమాతే ఇస్లామీ నాలుగు స్థానాల్లో పోటీ చేసి, మరో నాలుగు స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులకు మద్దతు తెలిపింది. అయితే. కుల్‌గాం నుంచి జమాతే ఇస్లామీ మద్దతు ఇచ్చిన సయర్ అహ్మద్ రెషీ, లంగేట్ నుంచి ఎంపీ ఇంజినీర్ రషీద్ సోదరుడు, అవామీ ఇత్తెహాద్ అభ్యర్థి కుర్షీద్ అహ్మద్ షేక్ మాత్రమే విజయం సాధించారు. ఉగ్రవాది అఫ్జల్ గురు సోదరుడు అజాజ్ అహ్మద్ గురుకు కేవలం 129 ఓట్లే వచ్చాయి.

## తెలంగాణలో మోటార్ వెహికిల్ యాక్ట్
# మరింత కఠినతరం

మొదటి పేజీ తరువాయి...

ప్రతిపాదించినట్లు తెలిసింది. కొత్తగా కొనుగోలు చేసే వెహికల్ విలువ ఆధారంగా ఈ డిస్కౌంట్ మొత్తం ఉంటుందని రవాణాశాఖ అధికారులు తెలిపారు. కర్ణాటక, మహారాష్ట్ర లాంటి రాష్ట్రాల్లోని పాలసీలను అధ్యయనం చేసి.. తెలంగాణలోనూ అమలు చేసేందుకు కొత్తగా జీవో తీసుకొచ్చామని తెలిపారు. ఇక.. వాహన కాలుష్య నియంత్రణ, ఫిట్‌నెస్‌కు సంబంధించి కఠిన చర్యలు తీసుకోబోతున్నట్లు వెల్లడించారు మంత్రి పొన్నం ప్రభాకర్. వాహనాల ఫిట్‌నెస్ టెస్టింగ్ కోసం ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్లు నిర్మిస్తామన్నారు. ప్రస్తుతం ఆర్టీవో ఆఫీసుల్లో వాహనాల ఫిట్‌నెస్ టెస్టింగ్ సరిగ్గా జరగడం లేదని.. ఇకపై ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్లలో వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మరోవైపు.. తెలంగాణలో రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. డ్రైవింగ్‌పై, డ్రైవింగ్ రూల్స్‌పై విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పిస్తామని.. రూల్స్ అతిక్రమిస్తే డ్రైవింగ్ లైసెన్సులు శాశ్వతంగా రద్దు చేస్తామని స్పష్టం చేశారు మంత్రి పొన్నం ప్రభాకర్.

# మెషీన్ లెర్నింగ్ ఆవిష్కరణలకు నోబెల్

## భౌతిక శాస్త్రంలో ఇద్దరికి పురస్కారం..
## జాన్ హెూప్‌ఫీల్డ్, హింటన్‌కు అవార్డు

**స్టాక్‌హోమ్, అక్టోబర్ 8 (ప్రభాత ఉదయం):** భౌతిక శాస్త్రంలో విశేష సేవలు అందించిన శాస్త్రవేత్తలు జాన్ హెూప్‌ఫీల్డ్, 'గాడ్ ఫాదర్ ఆఫ్ ఏఐ' జెఫ్రీ హింటన్‌కు ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారం లభించింది. స్టాక్‌హోమ్‌లోని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ బుధవారం 2024కు గానూ భౌతిక శాస్త్రంలో వీరిని నోబెల్ పురస్కారానికి ఎంపిక చేసింది. 'వీరిద్దరూ భౌతికశాస్త్రంలోని సాధనాలను ఉపయోగించి నిర్మించిన పద్ధతులు నేడు శక్తిమంతంగా మారిన మెషీన్ లెర్నింగ్‌కు పునాదులు వేయడానికి ఉపయోగపడ్డాయి. ఆర్టిఫిషియల్ న్యూరల్ నెట్‌వర్క్ ఆధారిత మెషీన్ లెర్నింగ్ ప్రస్తుతం ఇంజినీరింగ్‌లో, నిత్య జీవితంలో విప్లవాత్మక శాస్త్రంగా మారింది' అని రాయల్ స్వీడిష్ అకాడమీ ప్రకటించింది. కాగా, ప్రస్తుతం జాన్ హెూప్‌ఫీల్డ్ అమెరికాలోని ప్రిన్స్‌టన్ యూనివర్సిటీలో, జియోఫ్రే హింటన్ కెనడాలోని టొరంటో యూనివర్సిటీలో ప్రొఫెసర్లుగా పని చేస్తున్నారు. వీరికి నోబెల్ పురస్కారం కింద రూ.8.4 కోట్ల నగదు బహుమతి అందనుంది.

### ఏఐ దుష్పరిణామాలపై హింటన్ ఆందోళన

నోబెల్ పురస్కారానికి ఎంపికైన తర్వాత జరిగిన ఓ కార్యక్రమంలో హింటన్ మాట్లాడుతూ ఏఐ ద్వారా సంభవించనున్న దుష్పరిణామాలపై ఆందోళన పడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 'పారిశ్రామిక విప్లవం లాంటి భారీ ప్రభావం ఏఐ ద్వారా కూడా ఉంటుంది.ఇది మెరుగైన వైద్యసేవలు అందించగలదు. ఉత్పాదకతను ఇది భారీగా పెంచుతుంది. అయితే, దీని చెడు పరిణామాల పట్ల కూడా మనం ఆందోళన చెందాలి. ఏఐ లాంటివి మన నియంత్రణను దాటిపోతే కలిగే ముప్పు గురించి ఆందోళన అవసరం' అని హింటన్ అన్నారు. ఏఐ రంగంలో నైతికతను పాటించడం, బాధ్యతాయుతమైన అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.



# 10న ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ

మొదటి పేజీ తరువాయి...



అధికారులు హాజరైన ఈ సమావేశంలో సి.ఎస్. మాట్లాడుతూ, 10వ తేదీ సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగాగల అమరవీరుల స్మారక కేంద్రం నుండి వేలాది మంది మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా ట్యాంక్ బండ్ పైకి చేరుకుంటారని, వీరితోపాటు వందలాది మంది కళాకారులు తమ కళారూపాలతో ర్యాలీగా వస్తారని వివరించారు. ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసే వేదిక వద్ద జరిగే ఈ బతుకమ్మ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు హాజరవుతారని అన్నారు. ఈ సందర్భంగా, బుద్ధ విగ్రహం, సంజీవయ్య పార్క్ లనుండి ప్రత్యేకంగా ఫైర్ వర్క్, లేజర్ షో ల ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. ఈ బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని పండగ శోభ వచ్చేలా నగరంలోని 150 ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఏర్పాటు చేయడమే కాకుండా పలు జంక్షన్ల కేంద్రాల వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించినట్టు తెలిపారు. నగరంలోని అన్ని ప్రధాన కార్యాలయాలను కూడా విద్యుత్ దీపాలతో అలంకరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ట్యాంక్ బండ్ పై బతుకమ్మ ఆడేందుకు సమీపంలోని వాడలు, కాలనీలు, బస్తీల నుండి పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశమున్నందున వారికి ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా, ట్యాంక్ బండ్ చిల్డ్రన్స్ పార్క్ లోఉన్న బతుకమ్మ ఘాట్ తోపాటు నె÷%-%లకెస్ రోడ్డులో బతుకమ్మ ల నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాటు చేయాలని హెచ్ఎండీఏ, జీహెచ్ ఎంసీ అధికారులను కోరారు. సాయంత్రం 5 .30 నుండి 7 .30 గంటల మధ్య ట్యాంకు బండ్ పై బతుకమ్మ ఉత్సవాలు జరుగుతున్నందున ట్రాఫిక్ డైవర్షన్, బారికేడిరగ్, కనీస సౌకర్యాల ఏర్పాట్లను చేపట్టాలని తెలిపారు. అమరవీరుల స్మారక కేంద్రం నుండి ట్యాంక్ బండ్ వరకు ప్రత్యేకంగా బారికేడిరగ్, లైటింగ్ సౌకర్యాలను కల్పించాలని కోరారు. ప్రతీ శాఖ ఒక సీనియర్ అధికారిని ప్రత్యేకంగా నియమించి ఏర్పాట్లను పర్యవేక్షించాలని సి.ఎస్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు వాణి ప్రసాద్, దాన కిషోర్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జోంగ్తు,హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సి.వీ ఆనంద్, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# ఎల్బీ స్టేడియంలో మెగా డిఎస్సీ వేడుక

మొదటి పేజీ తరువాయి...

తెలిపారు. ఏఆర్ పెట్రోల్ బంక్ జంక్షన్ నుంచి బీజేఆర్ విగ్రహం వైపు వచ్చే ట్రాఫిక్‌ని ఏఆర్ వద్ద డైవర్ట్ చేసి నాంపల్లి రైల్వే స్టేషన్ వైపు మళ్ళించనున్నారు. బషీర్‌బాగ్ నుంచి ఏఆర్ జంక్షన్ వైపు వచ్చే ట్రాఫిక్‌ని పెట్రోల్ బంక్, బీజేఆర్ విగ్రహం వద్ద , అబిడ్స్, నాంపల్లి స్టేషన్ రోడ్డు వైపు డైవర్ట్ చేయనున్నారు. రవీంద్ర భారతి నుంచి బీజేఆర్ విగ్రహం వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులను ఏఆర్ వద్ద మళ్లించనున్నట్లు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ వెల్లడిరచింది. ఎల్బీ స్టేడియం వైపు వెళ్లే నగరవాసులు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 12న దసరా పండుగ కావడంతో హైదరాబాద్ నుంచి సద్దుల బతుకమ్మ, దసరా పండుగులకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా టీజీఎస్ఆర్టీసీ కూడా అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ పండుగలకు రాష్ట్రవ్యాప్తంగా 6304 ప్రత్యేక బస్సులను నడుపుతోంది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఎల్బీనగర్ ఆరాంఘర్, కూకట్ పల్లి, గచ్చిబౌలి, బోయిన్ పల్లి, జగద్గిరిగుట్ట, సుచిత్ర, ఐఎస్ సదన్, బోరబండ, శంషాబాద్‌లలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. అందుకే ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక క్యాంప్‌లను ఏర్పాటు చేసి ప్రయాణికులకు అన్ని సౌకర్యాలను కల్పించాలని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయించింది.

## ఫీజు రియంబర్స్‌మెంట్
# చెల్లింపులో వివక్ష


### ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీలకు అన్యాయం
### జీతాలు ఇవ్వలేక యాజమాన్యాలు ఆందోళన
### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు



**హైదరాబాద్, అక్టోబర్ 8 (ప్రభాత ఉదయం):** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా, సుమారు 13 లక్షల మంది విద్యార్థుల జీవితాలను కాంగ్రెస్ ప్రభుత్వం అగమ్యగోచరంగా మార్చింది అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల జరుగుతున్న ఇబ్బందులను హరీశ్‌రావుకు తెలంగాణ ప్రయివేటు డిగ్రీ, పీజీ కాలేజేస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు వివరించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం మూలంగా.. టీసీ, ఇతర సర్టిఫికెట్లు యాజమాన్యాలు ఇవ్వడం లేదు. దీని వల్ల విద్యార్థులు విద్యా సంవత్సరం కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. దీనివల్ల విద్యార్థులతో పాటు, తల్లిదండ్రులు, కాలేజీ యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక, మానసిక ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నదని హరీశ్‌రావు మండిపడ్డారు. విద్యా వ్యవస్థ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి ఇంతకు మించిన ఉదాహరణ లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 19 వేల కోట్లను ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం విడుదల చేయడం జరిగింది. ప్రతి ఏడాది సగటున క్రమం తప్పకుండా రెండు వేల కోట్లు విడుదల చేసిందని, కరోనా వంటి సంక్షోభ సమయంలోనూ ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికి కేవలం విద్యార్థుల భవిష్యత్తును, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలల్లో ఒక్క రూపాయి ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా విద్య పట్ల తమకున్న ప్రాధాన్యాన్ని చాటి చెబుతుందని హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. దసరా, దీపావళి వేళ సిబ్బందికి జీతాలు కూడా చెల్లించలేక పోతున్నామని అసోసియేషన్ సభ్యులు వివరించారు. సిబ్బంది నుండి తమపై విపరీతమైన ఒత్తిడి వస్తున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భవనాల అ÷-దదెలు చెల్లించలేక, తెచ్చిన అప్పులు వడ్డీలు కట్టలేక, కొత్త అప్పులు దొరక్క కళాశాలల నిర్వహణ భారంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ బకాయిలు చెల్లించేలా ప్రభుత్వాన్ని నిలదీస్తాం..ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. 13 లక్షల విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# లక్ష్మీదేవి అవతారంలో అమ్మవారికి అలంకరణ

రాజేంద్రనగర్, అక్టోబర్ 8 (ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని భవానీ కాలనీ (ప్రేమావతి పేట) శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో సాగుతున్నాయి. మంగళవారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 6 వ రోజు లక్ష్మి దేవి రూపంలో అమ్మవారిని అలంకరించి మహిళలు సామూహిక కుంకుమ అర్చన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు






భవాని కాలనీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు


# శివాలయంకు దారి వదలాలి: బీజేపీ






రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ అనిత లకు వినతి పత్రం అందచేస్తున్న బీజేపీ నాయకులు

బుద్వేల్, అక్టోబరు8(ప్రభాత ఉదయం): రాజేంద్ర నగర్ నియోజక వర్గ పరిధిలోని శివరాం పల్లి వీకర్ సెక్షన్ కాలనీ లోని పురాతన శివాలయాన్ని దర్శించుకోవడానికి దారి ని వదలాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఇదే విషయమే మంగళవారం రాజేంద్రనగర్ లోని ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ప్రశాంత్, వెజిటేబుల్ రీసెర్చ్ సెక్షన్ హెడ్ డాక్టర్ అనితలను కలిసి వినతి పత్రాలు అందజేశారు. 50 సంవత్సరాలుగా పూజలు చేసుకోవడానికి వీలున్న శివరాంపల్లి వీకర్ సెక్షన్ కాలనీలోని శివాలయం కు వెళ్లకుండా శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం అధికారులు రహదారికి అడ్డుగా గోడను నిర్మించారని వాపోయారు. ఈ విషయం పై కాలనీ వాసులు, ప్రజలు రాజేంద్ర నగర్ నియోజక వర్గ బీజేపీ నాయకుల దృష్టి కి తీసుకు వెళ్లడం తో మంగళవారం వారు శివరాంపల్లి కి చేరుకుని అధికారులతో మాట్లాడారు. పూజలు చేసుకోవడానికి కనీసం గేటు అయినా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థి గా పోటీ చేసిన తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ నాయకులు, కార్యకర్తల తో కలిసి శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం కి చేరుకొని అధికారులతో మాట్లాడారు. పురాతన శివాలయాన్ని దర్శించుకోవడానికి వీలు లేకుండా అడ్డుగా గోడను నిర్మించి భక్తులకు ఇబ్బందులకు గురవుతు న్నారన్నారు. వెంటనే అడ్డుగా నిర్మించిన గోడ ను తొలగించి భక్తులు శివాలయానికి వెళ్లి విధంగా గేట్ ను ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. పార్టీ సీనియర్ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. సానుకూలంగా స్పందించిన కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం అధికారులు ప్రజలకు ఇబ్బందులూ తలెత్తకుండా గేట్ ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగా రెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, బొక్క బల్ రెడ్డి, రాజేంద్ర అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్ ,జోగి రవి, విజయ్, బాబు రావు, సత్యనారాయణ, పాండు యాదవ్, ఎన్ను శంకర్, శివ, రాజు, మరియు స్థానిక యువకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.



హైదర్‌గూడలోని ఛత్ర పతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన లక్ష్మీ దేవి అమ్మ వారిని కరెన్సీ తో అలంకరించిన భక్తులు





టీఎన్జీవో కాలనీ సాయి కాలనీ లో గల దుర్గాభవానీ దేవాలయం లో మహాలక్ష్మీ దేవి అమ్మ వారిని కరెన్సీ తో అలంకరించిన భక్తులు




గ్రేటర్ దక్షిణ మండలం జోనల్ కమిషనర్ వెంకన్న కు వినతిపత్రం అందచేస్తున్న మాజీ కౌన్సిలర్ మహ్మద్ షరీఫ్, రాఘవేంద్ర కాలనీ మజ్లీస్ అధ్యక్షుడు మహ్మద్ అర్బాజ్

## శాస్త్రిపురం డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

బుద్వేల్, ఆక్టోబరు8(ప్రభాత ఉదయం): శాస్త్రీపురం డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ మాజీ కౌన్సిలర్ మహ్మద్ షరీఫ్, రాఘవేంద్ర కాలనీ మజ్లిస్ అధ్యక్షుడు మహ్మద్ అర్బాజ్ లు గ్రేటర్ దక్షిణ మండలం జోనల్ కమిషనర్ వెంకన్నను కలిసి వినతి పత్రం అందజేశారు. శాసనమండలి సభ్యుడు మీర్జా రహ్మత్ బేగ్ సిఫార్సు లేఖను వినతిపత్రం కు జత చేశారు. శాస్త్రి పురం డివిజన్ లో అనేక సమస్యలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. డివిజన్ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దానికి జోనల్ కమిషనర్ వెంకన్న సానుకూలంగా స్పందించినట్లు మహ్మద్ అర్బాజ్ వెల్లడించారు



అమ్మ వారికి శేష వస్త్రాలు సమర్పించిన కమల కిషోర్ కుమార్ దంపతులు

## మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న కమల కిషోర్ కుమార్ దంపతులు

బుద్వేల్, అక్టోబరు8(ప్రభాత ఉదయం):రాజేంద్రనగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ( హరి హర క్షేత్రం) లో మంగళవారం శ్రీ మహాలక్ష్మి అమ్మవారి అవతరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. మహాలక్ష్మి అమ్మవారికి శ్రీ కమల కిషోర్ కుమార్ దంపతులు శేష వస్త్రములు సమర్పించారు.

**నేడు సరస్వతీ దేవి రూపంలో...**

బుధవారం హరి హర క్షేత్రంలో అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. మొదటగా చిన్నారులకు అమ్మవారి దర్శనం ఇవ్వడం జరుగుతుందన్నారు. తర్వాత పెద్దలకు దర్శనం చేసుకునే అవకాశాన్ని కల్పించినట్లు ఆలయ పూజారి అనంతాచార్యులు తెలిపారు.



వ్యవసాయ విశ్వవిద్యాలయంను సందర్శించిన వెల్లుర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులు

## విద్య, పరిశోధన సంస్థలను సందర్శించిన వీఐటీ విద్యార్థులు

బుద్వేల్, అక్టోబరు8(ప్రభాత ఉదయం) : తమిళనాడులోని వెల్లుర్ ఇనిస్టిట్యూట్ టెక్నాలజీ (వీ ఐ టీ) కి చెందిన 120 మంది విద్యార్థులు స్టడీ టూర్ లో భాగంగా తెలంగాణలోని పలు వ్యవసాయ, విద్యా , పరిశోధన సంస్థలను సందర్శించారు. ఈ నెల 6వ తేదీన నగరానికి వచ్చిన విద్యార్థులు ముందుగా పటాన్ చెరువు లో గల ఇక్రిశాట్ ను సందర్శించారు. అనంతరం సంతోష్ నగర్ లో గల క్రీడా సంస్థ ను సందర్శించారు. వీరంతా వీ ఐ టీ లో బీఎస్సీ అగ్రికల్చర్ చదువుతున్నారు. ఆ తర్వాత రాజేంద్రనగర్ లోని మేనేజ్, నార్మ్, వ్యవసాయ విశ్వవిద్యాలయం లను సందర్శించారు. ఆ సంస్థలు చేస్తున్న పరిశోధకులు, విద్య, విస్తరణ కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. వ్యవసాయ విద్య నభ్యసిస్తున్న విద్యార్థుల కు ఎలాంటి అవకాశాలు ఉంటాయో తెలుసుకున్నారు.



## నేడు కొత్తకోటకు బీజేపీ ఎంపీ డీకే అరుణ రాక

కొత్తకోట, అక్టోబర్ 8(ప్రభాత ఉదయం): భారతీయ జనతా పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ కొత్తకోట పట్టణానికి వస్తున్నారని బీజేపీ సభ్యత్వాల ప్రముఖ్ వనపర్తి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం 11:00 గంటలకు కొత్తకోట లోని శాంతి నగర్ కాలనీతోపాటు 11వ వార్డ్ లో సభ్యత్వాల కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వార్డ్ కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్, శ్రీనివాస్ రెడ్డి,లు కోరారు.





## భవిష్యత్ సోషలిజందే

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు**

కొత్తకోట, అక్టోబర్ 8(ప్రభాత ఉదయం) ప్రపంచంలో పెట్టుబడి విధానం అమెరికా, బ్రిటిష్ తదితర పెట్టుబడిదారీ దేశాలు సంక్షోభంలో ఉన్నాయని, కార్మిక వర్గ రాజ్యం సోషలిస్ట్ సమాజం చైనా, క్యూబా, వియత్నం, ఉత్తర కొరియా, లావోస్ దేశాలు స్థిరంగా అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని భవిష్యత్తు సోషలిజం దే అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు అన్నారు. మంగళవారం కొత్తకోట సిపిఎం.శాఖ మహాసభ బి. నరసింహ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ,ఎర్రజెండా పని అయిపోయిందన్న బూర్జువా మేధావుల నోళ్లు మూతపడ్డాయని దాదాపు పది లాటిన్ అమెరికా దేశాలలో ఎర్రజెండా గెలిచిందని, ఇటీవల జరిగిన శ్రీలంక అధ్యక్ష ఎన్నికలలో ఎర్రజెండా రెపరెపలాడింది అన్నారు. గత ఎన్నికల్లో మూడు శాతం ఓట్లు, మూడు సీట్లు శ్రీలంకలో వచ్చాయని, నేడు ఏకంగా మార్క్సిస్టు నాయకులు దిశ నాయకే దేశ అధ్యక్షులు అయ్యారని తెలిపారు. భవిష్యత్తు మొత్తం సోషలిజం దే అని చెప్పారు. భారతదేశంలో మతోన్మాద బిజెపి అధికారంలో రాజ్యాంగానికి ప్రమాదంగా ఏర్పడిందని విమర్శించారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులు రద్దు చేయాలని 15,లక్షల కోట్ల కార్పొరేట్ టాక్స్ మాఫీ చేశారని, పేదలపై జిఎస్టి పేరా పన్నులు, ధరలు పెంచుతున్నారన్నారు. రాష్ట్రంలో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, నాన్ పర్మినెంట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని హమాలీ కార్మికులకు, డ్రైవర్స్ ఇతర అసంఘటిత కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనము నెలకు 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం శాఖ కార్యదర్శిగా బొబ్బిలి నిక్సన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నరసింహ,రాములు, బాలస్వామి, కురుమన్న, శేఖర్ ,కొండన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులతో కిటకిటలాడుతున్న ఆరాంఘర్ గ్రామీణ బస్ స్టాప్

బుద్వేల్, అక్టోబరు8(ప్రభాత ఉదయం): దసరా పండుగ సెలవులకు స్వగ్రామాలకు వెళ్తున్న ప్రయాణికులతో ఆరాంఘర్ గ్రామీణ బస్ స్టాప్ రద్దీగా మారింది. దసరా పండుగకు విద్యార్థులకు సెలవులు రావడంతో కుటుంబ సమేతంగా స్వగ్రామాలకు వెళ్తున్నారు. కడప, కర్నూల్, గద్వాల్, మహబూబ్ నగర్, జడ్చర్ల, షాద్ నగర్ ప్రాంతాలకు వెళ్ళడానికి ప్రయాణికులు గ్రామీణ బస్ స్టాప్ కు తరలివస్తున్నారు. దీంతో బస్టాప్ రద్దీగా మారింది. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ ఆర్టీసీ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.





దసరా పండుగకు స్వ గ్రామాలకు వెళ్లే ప్రయాణికులతో రద్దీగా కనిపిస్తున్న ఆరాంఘర్ గ్రామీణ బస్ స్టాప్.. పండుగకు గ్రామాలకు వెళ్తున్న ప్రజలు

# ఆలయ అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తాం


ఆలయ అభివృద్ధి పై వినతి పత్రం అందజేస్తున్న అధికారులు


అమ్మవారికి పట్టు వస్త్రాలు తెస్తున్న మంత్రి కొండా సురేఖ


మంత్రి కొండా సురేఖకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 8(ప్రభాత ఉదయం)శ్రీ జోగులాంబ అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని, ఆలయ అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖా మాత్యులు కొండా సురేఖ అన్నారు. మంగళవారం దేవి శరన్నవరాత్రులు సందర్భంగా అలంపూర్ లోని శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన మంత్రికి దేవాలయ అర్చకులు స్వాగతం పలికారు. ముందుగా శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం సందర్శించి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. అనంతరం శ్రీ జోగులాంబ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి పూజలు నిర్వహించిన తర్వాత, అర్చకులు అమ్మవారి ప్రసాదం, శేష వస్త్రం బహుకరించి ఆశీర్వాదాలు అందజేశారు.తదనంతరం మంత్రి ప్రస్తుతం జరుగుతున్న ప్రసాద్ పథకం పనులను పరిశీలించారు. పథకం ప్రణాళికను మ్యాప్‌లో చూసి, ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పథకం పరిసరాలను కూడా తనిఖీ చేసి, పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తి పీఠమైన శ్రీ జోగులాంబ దేవి, శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. దేవి శరన్నవరాత్రులు సందర్భంగా కళ్యాణ పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగిందని పేర్కొన్నారు. కృష్ణా, తుంగభద్ర నదుల కలయిక ఈ క్షేత్రానికి ప్రత్యేకతను ఇస్తుందని, అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఇక్కడ నవబ్రహ్మణుల పూజల కారణంగా ప్రజల కష్టాలు, సమస్యలు తీరుతాయని, ఈ ఆలయాన్ని "దక్షిణ కైలాసం" అని కూడా పిలుస్తారని తెలిపారు. చాళుక్య కాలంలో ఈ క్షేత్రం ఒక వెలుగు వెలిగిందని, శాతవాహనులు, బాదామి చాళుక్యుల కాలంలో ప్రసిద్ధి చెందిన క్షేత్రంగా దీనిని పశ్చిమ శ్రీశైలమని కూడా పిలుస్తారని అన్నారు. మన రాష్ట్రంలో ఇలాంటి పుణ్యక్షేత్రం ఉండటం అదృష్టమని, ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. టెంపుల్ టూరిజం అభివృద్ధి, ఎకో టూరిజం పురావస్తు శాఖలతో సమన్వయం చేసి, ఈ అంశాలను సీఎంరేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ప్రగతిని సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం కేంద్రం, రాష్ట్రం నుండి కావాల్సిన నిధులు సమకూర్చే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పుష్కర్ ఘాట్ దగ్గర స్నానం కోసం మంచి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఆలయ పరిసరాలలో పెండింగ్‌లో ఉన్న ప్రసాద్ పథకం పనులను త్వరగా పూర్తి చేస్తామని ఇందుకోసం సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నవరాత్రుల సమయంలో అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆలయ ఈవోకు ఆదేశించారు. అంతకు ముందు హరిత హోటల్‌లో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, జిల్లా ఎస్పీ తోట శ్రీనివాస రావు పుష్పగుచ్ఛం అందజేసి, మంత్రి స్వాగతం పలికారు.అనంతరం మంత్రి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ , జిల్లా ఎస్పీ తోట శ్రీనివాస రావు, దేవాలయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణ, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, ఆర్డిఓ రామచందర్, ఆలయ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, ఈ.ఓ పురేందర్,స్థానిక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నియంత్రణ కోసం పెద్ద షాపూర్‌లో భారీ కేడ్లు ఏర్పాటు చేసిన లిమ్స్ ఆసుపత్రి

### డాక్టర్ రామరాజును సన్మానించిన చంద్రశేఖర్ ముదిరాజ్

శంషాబాద్, అక్టోబర్ 8 (ప్రభాత ఉదయం) పెద్ద షాపూర్ గ్రామంలో ఇటీవల ట్రాఫిక్ సమస్య తీవ్రంగా పెరిగిపోవడంతోభారీ వాహనాల సంచారంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. వాహనాలు విపరీతమైన స్పీడ్ తో వెళ్లడం వల్ల తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని పెద్దషాపూర్ మాజీ సర్పంచ్ చేక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ లీమ్స్ ఆస్పత్రి యజమాన్యాన్ని కలిసి బారికేడ్లు ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. ఆయన అభ్యర్థన మేరకు లిమ్స్ హాస్పిటల్ ఎండి డాక్టర్ రామరాజు వెహికల్ స్పీడ్ నియంత్రణకై నాలుగు బార్కెడ్లు పెద్దషాపూర్ గ్రామానికి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ లిమ్స్ ఆసుపత్రి ఎండి డాక్టర్ రామరాజు ని ఘనంగ శాలువా పూలమాలలతో సన్మానించి గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ జితేందర్ రెడ్డి. కారోబార్ రాజిరెడ్డి స్థానికులు సురేష్ నాయక్. శివ. పవన్. శ్రీకాంత్. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





బతుకమ్మ ఆడుతున్న మహిళలు

## వైభవంగా బతుకమ్మ సంబురాలు

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 8(ప్రభాత ఉదయం)సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో కొనసాగుతున్నాయి. బతుకమ్మ వేడుకల్లో భాగంగా మంగళవారం గ్రామాల్లో, పట్టణాల్లో మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి ఆడి పాడారు. వేడకలతో జిల్లాలో సందడి నెలకొంది.



## మధురనగర్‌లో ఘనంగా దేవిషరన్నవరాత్రి వేడుకలు

శంషాబాద్, అక్టోబర్ 8( ప్రభాత ఉదయం) మధురనగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా దేవి మాతా ఉత్సవాలు జరుగుతున్నాయి. రోజు ఉదయం, సాయంత్రం, భారీ సంఖ్యలో భక్తులు పూజల్లో పాల్గొంటున్నారు. దుర్గ దేవిని రోజుకో రూపంలో అలంకరణ లో సేవిస్తున్నారు. హారతి,కుంకుమార్చన లో భారీగా మహిళలు పాల్గొంటున్నారు. అమ్మవారికి నైవేద్యం, సమర్పించిన తరువాత, అన్నదానం (అన్న ప్రసాదము) కార్యక్రమం, మధురనగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో కాలనీ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు.



## శిశువు మృతిపై విచారణ

గద్వాల, అక్టోబర్ 8(ప్రభాత ఉదయం) జిల్లా కేంద్రంలోని కేపిఎన్ ప్రైవేటు ఆసుపత్రిలో శిశువు మృతిపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్ ఎస్ కే. సిద్ధప్ప మరియు ప్రోగ్రాం ఆఫీసర్ మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్. ప్రసూన రాణి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది మంగళవారం విచారణ చేపట్టారు. ఎల్కూర్ గ్రామానికి చెందిన నాగరాణి పురటినొప్పులు రాగ డెలివరి కోసం కేపిఎన్ ఆసుపత్రిలో చేర్పించారు. కాన్పు సమయంలో శిశువు మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపించిన నేపథ్యంలో డిఎంహెచ్ఓ అధికారులు శిశువు మృతి పై విచారణ చేసి, శిశువు మృతికి గల కారణాలపై హాస్పిటల్ యాజమాన్యాని అడిగి తెలుసుకున్నారు. కే పీయన్ ప్రైవేట్ ఆస్పత్రిలో గల ఓపీ రిజిస్టర్, ఐపీ రిజిస్టర్, కేస్ షీట్ , డిశ్చార్జ్ సమ్మెరీ, ల్యాబ్ రిపోర్ట్స్, ఫార్మసీ బిల్స్ ను పరిశీలించారు. విచారణ చేసిన అనంతరం పూర్తి నివేధికను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సమర్పించనున్నట్లు డిఎంహెచ్ఓ డాక్టర్ ఎస్ కె సిద్దప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ ఎడ్యుకేషన్ మీడియా అధికారి కె. మధుసూదన్ రెడ్డి, డిడిఎం రామాంజనేయులు,హెల్త్ అసిస్టెంట్ నరసయ్య, సిబ్బంది పాల్గొన్నారు.


హర్యానాలో హ్యాట్రిక్ విజయం సాధించిన సందర్భంగా విజయోత్సవ సంబరాలు జరుపుకుంటున్న బిజెపి నాయకులు

## హర్యానాలో బిజెపి గెలుపు

### కొత్తకోటలో పార్టీ సంబరాలు

కొత్తకోట, అక్టోబర్ 8(ప్రభాత ఉదయం)హర్యానా రాష్ట్రంలో బిజెపి పార్టీ గెలిచిన సందర్భంగా కొత్తకోట బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు పట్టణ చౌరస్తాలో మంగళవారం బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి కొత్తకోట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొమ్ము భరత్ భూషణ్ మాట్లాడుతూ హర్యానాలో బిజెపి పార్టీ నీ గెలిపించిన హర్యానా ప్రజలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతూ మోడీ నాయకత్వంలో హర్యానా ప్రజలకు సుస్థిర పాలన అందిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి,దాబా శీను,నరేందర్ గౌడ్, చక్రవర్తి గౌడ్, లచ్చ గౌడ్, రాజారాం,తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాల్లో అపశృతి

### ఆర్మీ జవాన్ పై కత్తితో దాడి... తీవ్రగాయాలు


గాయపడిన వ్యక్తికి ప్రథమ చికిత్స చేస్తున్న వైద్యులు

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 8(ప్రభాత ఉదయం)సౌండ్ చేయకు కంఠం కోస్తా ఇదేదో సినిమా డైలాగ్ లాగ.... మైక్ సౌండ్ ఎక్కువ పెట్టారని సహనం కోల్పోయిన ఓ యువకుడు ఓ ఆర్మీ జవాన్ పై కత్తి తో దాడి చేశాడు. ఈ దాడిలో ఆర్మీ జవాన్ కు తీవ్రగాయాలయ్యాయి. రేవులపల్లి గ్రామస్తులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.... ధరూర్ మండలం రేవులపల్లి గ్రామంలో సోమవారం రాత్రి బతుకమ్మ సంబరాల సందర్భంగా ఉత్సవాలు నిర్వహించేందుకు కాలనీలో మహిళలు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. బతుకమ్మ పాటలతో ఉత్సాహంగా మహిళలు నృత్యాలు చేస్తు ఎవరి పనిలో వారు ఉన్నారు. ఈ ఇంటి పక్కనున్న కృష్ణ అనే యువకుడు మైక్ సౌండ్ బంద్ చేయాలని వారితో వాగ్వివాదానికి దిగ్గాడు. సంబురాలు అయ్యాక పాటలు బంద్ చేస్తారు అని స్థానికులు నచ్చ చెప్పిన కూడా వినకుండా వాగ్వివాదానికి వారిపై వాగ్వివాదానికి దిగాడు. అదే కాలనీ లో ఉంటున్న ఆర్మీ జవాన్ మణివర్ధన్ అక్కడి చేరుకుని ఇరువర్గాలను శాంతింపజేయడానికి యత్నించాడు. సహనం కోల్పోయిన కృష్ణ ఆర్మీ జవాన్ పై కత్తితో దాడి చేసాడు. ఈ దాడిలో ఆర్మీ జవాన్ తీవ్రంగా గాయపడగా, చికిత్స కోసం గద్వాల ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం ఆర్మీ జవాన్ ను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించారు. దాడికి పాల్పడిన కృష్ణ అనే యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.


చంద్రశేఖర్ రెడ్డికి నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## సిడిసి చైర్మెన్‌గా చంద్రశేఖర్ రెడ్డి

కొత్తకోట, అక్టోబర్ 8(ప్రభాత ఉదయం) కొత్తకోట మండలం రామకృష్ణాపురం, అప్పరాల శివారులోనీ చక్కెర కర్మాగారం కు సంబంధించి చెరకు అభివృద్ధి మండలి చైర్మన్ గా పాపయ్యగారి చంద్రశేఖర్ రెడ్డి(గొల్ల బాబు) నియమితులయ్యారు. మంగళవారం ఈ మేరకు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు.సిడిసి చైర్మన్ గా నియమించినందులకు ఎమ్మెల్యే జిఎంఆర్ కు చంద్ర శేఖర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి: కలెక్టర్ సంతోష్

గద్వాల , అక్టోబర్8(ప్రభాత ఉదయం) వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఆదేశించారు. మంగళవారం అలంపూర్ ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని వార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలోని సిబ్బంది హాజరు పుస్తకాన్ని తనిఖీ చేసి సిబ్బంది ఎప్పటికప్పుడు ఆసుపత్రికి సమయానికి హాజరై, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని వైద్యులకు ఆదేశించారు. ఆసుపత్రిలోని ఔట్ పేషెంట్ ,ఇన్ పేషెంట్ వివరాలను కంప్యూటర్ ద్వారా పరిశీలించి, వివరాలను ఆన్ లైన్ లో సక్రమంగా నమోదు చేయాలని అన్నారు. ఫార్మసీలో అందుబాటులో ఉన్న అన్ని మందులు సక్రమంగా, ఉంచుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి మందుపై స్పష్టమైన పేర్లతో లేబుల్స్ ఉండాలని, మందులను వర్గీకరించి, గందరగోళం లేకుండా చక్కగా అమర్చాలని సూచించారు. అలాగే, ఫార్మసీ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా నిరంతరం శుభ్రత పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎక్స్‌రే, ఈసీజీ, డయాలసిస్ యూనిట్లను కూడా పరిశీలించి, పరికరాలు సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచేందుకు తీసుకోవలసిన చర్యలు , రోగులకు ల్యాబ్ టెస్టులు త్వరగా పూర్తి చేసి రిపోర్టులు సమయానికి అందించాలని అన్నారు. బ్లడ్ స్టోరేజ్ యూనిట్‌ను పరిశీలించి, ఎల్లప్పుడూ అవసరమైన రక్తం నిల్వ ఉండేలా చూడాలని ఆదేశించారు. ఆరోగ్యశ్రీ, హెల్త్ కార్డుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సరస్వతి, డాక్టర్స్ లక్ష్మమ్మ, ఫణీంద్ర ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.